అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు ఏర్పాటుకు

దరఖాస్తు చేసుకున్న ఆస్పత్రులను తనిఖీ నిర్వహించాలి

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఆస్పత్రులను పక్కాగా తనిఖీ నిర్వహించాలి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఆస్పత్రులను పక్కాగా తనిఖీ నిర్వహించాలనీ, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. సమాజం లో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమే అని లింగ వివక్ష ఉండ కూడదు అని తెలిపారు. గర్భంలో ఉన్న పిండం, తల్లి ఆరోగ్య పరిస్థితిపై పరీక్ష కోసం స్కానింగ్ పరికరాలు వాడాల్సి ఉంటుందని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత కారణంగా బాల, బాలికల లింగ నిష్పత్తిలో ఎక్కువ తేడాలు ఉన్నాయని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారికి 50 వేల రూపాయలు జరిమానితో పాటు మూడు సంవత్సరాల కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీలు, స్టింగ్ ఆపరేషన్, డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే ఆ సంస్థ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కావున ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టం పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు. డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ... జిల్లాలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ లపై నిరంతరము పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. లింగ నిష్పత్తి గురించి తెలిసేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కాటంరాజు, డిఎంహెచ్ఓ శ్రీహరి, డిపీఎంఓ శ్రీనివాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శాంత కుమారి, లీగల్ అడ్వైజర్ ఇంద్రాణి, గైనకాలజిస్ట్ డా. మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో

పేర్లు సరిచూసుకునేందుకు 4,5 తేదీల్లో ప్రత్యేక క్యాంప్

--- తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శ్రీమతి హరిత ---

విశాలాంధ్ర- తిరుపతి : ఓటర్ల జాబితాలో పేర్లు సరిచూసుకు నేందుకు, మార్పులు చేర్పులు చేసుకు నేందుకు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, ఈ నెల 4, 5 తేదీల్లో ప్రత్యేక క్యాంప్ నిర్వహించనున్నామని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి శ్రీమతి హరిత శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గ ప్రజలు తమ యొక్క ఓటు ను జాబితాలో తెలుసుకోవడానికి మరియు మార్పులు చేసుకోవడానికి సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) 167-తిరుపతి నియోజక వర్గ పరిధిలో ఉన్న 267 పోలి ంగ్ కేంద్రాలలో శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటారని తెలిపారు. .ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024- యొక్క ముసాయిదా ఓటర్ల జాబితా 167-తిరుపతి నియోజక వర్గం సంబంధించి 267 పోలింగ్ కేంద్రాల వివరాలు, ఓటర్ల వివరాలు అక్టోబర్ 27న ఓటర్ల సమాచారం నిమిత్తము భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రచురించడమైనదన్నారు. ప్రతి ఓటరు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉన్న బూత్ లెవెల్ ఆఫీసరు ద్వారా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరు లేని యెడల ఫారం-6 ను పూరించి దరఖాస్తు చేసుకోవాలని అన్నా రు. ఓటర్ల జాబితా లో ఓటరు వివరములు సవరించిన యెడల ఫారం-8 దరఖాస్తు చేసుకోవాలని అన్నా రు. ఓటరు జాబితాలో చనిపోయిన వారు నమోదు అయినచో అలాంటి ఓటరును తొలగించుటకు ఫారం-7 ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కొరకు ఫారం-6 ను ఓటర్ హెల్ప్లైన్ యాప్ ద్వారా కాని, వెబ్ సైట్ ద్వారా కానీ, మరియు దగ్గరలోని ఏరి యా బూత్ లెవెల్ ఆఫీసర్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటర్ల వివరాల కొరకు నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావున ఓటర్లు అందరు ఈ వెబ్ సైట్ నందుమీయొక్కపేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న దో లేదో సరి చూసుకోవాలని తెలిపారు. ఓటరు గా నమోదు అయిన వారు కార్డు ను ఓటర్ హెల్ప్ లైన్ యాప్ , వెబ్ సైట్ ద్వారా కానీ డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించు కోవచ్చునన్నారు.

శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ ఏజెన్సీ గ్రూప్ సీఈఓ



విశాలాంధ్ర - వరదయ్య పాలెం : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ గ్రూప్ సీఈఓ కిరణ్ సలికిరెడ్డి, తమ అధికారుల బృందంతో కలిసి శుక్రవా రం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలికి, సెజ్, డీటీజడ్, వేర్ హౌసింగ్ జోన్ ఎలక్ట్రానిక్ మాన్యు ఫ్యాక్చరింగ్ క్లస్టర్ లతో శ్రీసిటీ పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి తెలుసుకునేందుకు ఆసక్తి కనబరి చిన కిరణ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ క్లస్టర్ పనితీరు, అక్కడ పరిశ్రమల గురించి ఆరా తీశారు. శ్రీసిటీ అధికారులతో చర్చల అనంతరం ఆయన పారిశ్రామికవాడ పరిసరా లను వీక్షించారు. బ్లూస్టార్, డైకిన్ ఇండియా పరిశ్రమలను సందర్శించి, మానవ వనరులు, నైపుణ్యాభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలపై అభిప్రాయ సేకరణకు సంబంధించి ఆయా కంపెనీల సీనియర్ మేనేజర్లతో చర్చించారు.శ్రీసిటీ ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కిరణ్, భారీ ఉపాధి అవకాశాల సృష్టితో మెగా ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధికి కృషి చేసిన శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ పర్యటన తమకు ఎంతో ముఖ్యమైనదని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీ మరింత అభి.వృద్ధికి కిరణ్ సలికిరెడ్డి పరిశీలనలు, సూచనలు చాలా విలువైనవిగా తాను భావిస్తు న్నట్లు తెలిపారు. శ్రీసిటీలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం కోసం ప్రస్తుతం ఉన్న వ్యాపార అనుకూల వాతావరణం, పర్యావరణ వ్యవస్థను పరిశీలించడం ఈ పర్యటన ఉద్దేశం. అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కలిగిన సొసైటీ. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి ఇది పనిచేస్తుంది. వీటితో పాటు బ్రాండ్ మార్కెటింగ్, మెగా ఐటీ హబ్‌ల స్థాపినకు అనువైన ప్రదేశాలుగుర్తించి బ్లూప్రింట్ రూపకల్పన తదితర పనులను ఈ ఏజెన్సీ నిర్వహిస్తుంది.

గ్రామ స్వరాజ్యమా .. నీ అడ్రస్ ఎక్కడ?..

నిధులులేక నిర్వీరమవుతున్న పంచాయతీలు

-బాపూజీ కన్న కలలు గ్రామస్వరాజ్యానికి తూట్లు కానరాని అభివృద్ధి.

విశాలాంధ్ర - నారాయణవనం : ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గ్రామ స్వరాజ్యమా నీ అడ్రస్ ఎక్కడ? అని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిధులు లేక పంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయి. బాపూజీ కన్న కలలైన గ్రామ స్వరాజ్యానికి తూట్లు పడుతున్నాయి. సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలంలో అభి.వృద్ధి శూన్యం. పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు పక్కదారి పడుతుండటంతో పంచాయతీ అభివృద్ధి వనులు కుంటుపడి ఎక్కడి సమస్యలు అక్కడే కొట్టి మిట్టాడుతున్నాయి.వీటికి తోడు రీసర్వే. .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న భూ రక్ష రీ సర్వేలో భూగర్భ దారులకు చేరువ చూపి చెరువుల వరవు కాలు వలను అధికారులు పాలకులు ధారత్వం చేశారు.ఒరావు కాలువలు నిర్మాణం లేక నిధులతో పాటు పొలంలో సెలయేరై పొంగి రైతన్నలను తలిమి భూమిని ముద్దదిన ఒరావు కళ్ళవాలు శూన్యం చెరువు నీళ్లు వెళ్లడానికి దారి లేక మండలములో నీరు నిలిచి దుర్గంధం, ఆ గాలి పీల్చి అనారో గ్యంతో బాధపడుతున్న ప్రజలు.వీటికి నిదర్శ నమే స్థానిక మండలమైన నారాయణ వనంలో ఉన్న ఎరుకంబట్టు చెరువు వరవు కాలు వ ఈ చెరువు నీళ్లు స్థానిక మండలములో దాదాపు రెండు వేల ఎకరాలకు సెలయేర్ పొంగి పొలాల తో ముద్దాడి రైతన్నలను తలిమి అరుణానిధి లో కలిసి సెలయేరై పొంగి పారింది.కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఆ కాలువాలను భూ కబ్జాదారులకు దారదత్తం చేసి చెరువు నీళ్లు వెళ్లడానికి దారి లేక మండలంలో నిలిచి దుర్గంధం ఆ గాలి పీల్చి అనారోగ్యం తోబాధపడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు.వీరిపై చర్యలు తీసుకోక ఉన్నత అధికారుల నిర్లక్ష్యమే అనిస్థానిక ప్రజలు వాపోతున్నారు.

---- శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులను ----

ఎక్కువ దూరం నడిపిస్తున్నారు

- డయల్ యువర్ ఈవోలో ఫిర్యాదు

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను అనవసరంగా బ్రిడ్జిలు ఎక్కించి.. దింపి ఎక్కువ దూరం నడిపిస్తున్నారని మదనపల్లికి చెందిన ప్రసాద్ ఫిర్యాదు చేశాడు. మూడు వందల రూపాయల దర్శనానికి వస్తే కాలికి దెబ్బ తగిలినా బ్రిడ్జిపై ఎక్కించి ఎక్కువ దూరం నడిపించారని చెప్పగా భక్తులు స్లాట్ల ప్రకారం కాకుండా ముందుగానే వచ్చేస్తున్నారు. ఈ కారణంగా ఎక్కువ క్యూ లైన్లు ఏర్పాటు చేయాల్సి వస్తోందని ఈవో ధర్మారెడ్డి సమాధానమిచ్చారు.డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు. నిహారిక - కృష్ణాజిల్లా ప్రశ్న : దాతలు వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చా? ఈవో: దాతలు పది రోజుల్లో ఏదోఒకరోజు వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చు.గోవిందకోటి పుస్తకాలను టీటీడీ ముద్రిస్తోందని, త్వరలో ఆన్లైన్ తో పాటు టీటీడీ కళ్యాణ మండపాలు, సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. శ్రీనివాస్ - విశాఖప్రశ్న : పరకామణి సేవకులకు కూడా లక్కీ డిప్ లో ఆలయ డ్యూటీలు ఇవ్వండి. ఈవో: పరకామణి సేవ ముగిసిన తర్వాత ఆలయ విధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తాం. సూరిబాబు - హైదరాబాద్, బాలాజీ-వరంగల్, రామ్మో హన్- తాడేపల్లిప్రశ్న : దర్శనం టికెట్ బుక్ చేసుకున్నాం. అడ్వాన్స్ బుకింగ్ లో గది దొరకలేదు. ఈవో: తిరుమలలో 7 వేల గదులు మాత్రమే ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్ లో గదులు లభించని భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సిఆర్ఓలో నమోదు చేసుకుని కొంత సేపు వేచి ఉండి గదులు పొందవచ్చు. లేనిపక్షంలో తిరుపతిలో కూడా గదులు పొందే అవకాశం ఉంది. వెంకటరమణ - నెల్లూరుప్రశ్న : వైకుంఠ ఏకాదశి 10 రోజుల్లో లాకర్లు కూడా దొరకడం లేదు. ఈవో: వైకుంఠ ఏకాదశి సందర్భంగా పది రోజుల్లో భక్తులు ఎవరికి వారు ఆలోచించి 24 గంటల తర్వాత గదులను గానీ, లాకర్లను గానీ ఖాళీ చేసి ఇతర భక్తులకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. చరణ్ - పల్నాడు, ఏలుస్వామి-అనంతపురం, సెల్వం తమిళనాడు.ప్రశ్న : టికెట్ ఉన్న భక్తులనే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతిస్తారా. ఈవో : వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు 10 రోజులపాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాం. ఇందుకోసం నవంబర్ 10న 2.25 లక్షల రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్లైన్లో విడుదల చేస్తాం. తిరుపతిలో 9 తొమ్మిది ప్రాంతాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి 4.25 లక్షల సర్వదర్శనం టైం స్లాట్ టోకెన్లు వైకుంఠ ఏకాదశి ముందు రోజు నుంచి జారీ చేస్తాం. శ్రీవాణి దాతలకు రోజుకు 2 వేల ఎస్ఇడి టికెట్లు జారీ చేస్తాం. దర్శన టికెట్లు లేని వారికి శ్రీవారి దర్శనం సాధ్యం కాదు. ఇలాంటి వారు తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పణ, స్వామివారి లడ్డూ ప్రసాదం పొందొచ్చు. దర్శన టికెట్లు లేకుండా భక్తులను అనుమతిస్తే కిలోమీటర్ల మేర క్యూలైన్లలో భక్తులు వేచి ఉండి ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కావున గత మూడేళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని ఈ ఏడాది కూడా అమలు చేస్తాం.. ఈ కార్యక్రమంలో టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్, చీఫ్ ఇంజీనీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి

- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర - గూడూరు : అభివృద్ధికి కేరాఫ్ తెలుగుదేశం పార్టీ అని, గూడూరులో ఏ వార్డుకి వెళ్లినా సిమెంట్ రోడ్లు దర్శనమిస్తున్నాయంటే అది టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధేనని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గురువారం ఎమ్మెల్యే వ్యాఖ్యలకు రీ కౌంటర్ గా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తాను మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా గూడూరు పట్టణం, నియోజకవర్గ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించలేదన్నారు.305 కోట్ల రూపాయలతో పట్టణంలో పైప్ లైన్ పనులు, సీసీ రోడ్లు వేయించామన్నారు. రైతు బజార్లు తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభమయ్యాయని, తాను మున్సిపల్ చైర్మన్ గా గూడూరు పట్టణంలో రైతు బజార్ ప్రారంభించానని గుర్తు చేశారు. ఇలా అన్ని ప్రాంతాల్లో తాను చేసిన అభివృద్ధిని వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు మాట్లాడుతూ 1997లోనే రాజావీధిలో సీసీ రోడ్డు వేశామన్నారు. జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ వైసీపీ నాయకులు 2019 నుండి చేపట్టిన అభివృద్ధి పనులు, సీ బిల్లులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీ నాయకులు ఎండీ. అబ్దుల్ రహీం మాట్లాడుతూ పాశిం సునీల్ కుమార్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ తరపున చైర్మన్ గా, గూడూరు పట్టణంలో టీడీపీ తరపున మున్సిపల్ చైర్మన్ గా, వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారంటే ప్రజాదరణ ఉంది కాబట్టేనన్నారు. ఎస్సీ సెల్ నాయకులు పల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ అవాస్తవాలు మాట్లాడితే , మా నాయకుడి జోలికొస్తే ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,బిల్లు చెంచురామయ్య, రహీం, సునీల్, వాటంబేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం

టిడిపి నగర అధ్యక్షుడు చినబాబు

విశాలాంధ్ర - తిరుపతి : భారతదేశంలోనే అత్యంత విలువలతో కూడిన రాజకీయం చేస్తూ క్రమశిక్షణతో నేటికీ ప్రజాధరణ పొందుతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది మా తెలుగుదేశం పార్టీ నేనని టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ (చినబాబు) ఆశాభం వ్యక్తం చేశారు తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలకు పైగా తెలుగుదేశం పార్టీ అత్యంత విలువైన విలువలతో కూడిన రాజకీయంతో ప్రజాదరణ పొందుతూ. ప్రధాన ప్రతిప క్షం లో ఉందని కొనియాడారు. మాజీ సీఎం వైయస్సార్ స్వర్గస్తులైన వెంటనే వైసీపీ పుట్టిందన్నారు. వైకాపా పాల న లోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డి హతమయ్యారని విమర్శించారు. ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో ఎన్నో హత్యలు , భూకబ్జాలు , అవినీతి మనవయ మైన పాలన కొనసాగింద ని దుయ్యబట్టారు రానున్న 2014 ఎన్నికల్లో ఎంతమంది హతమ వుతారో. అది తల్లో , చెల్లెలో భవిష్యత్తు చెబుతుందని జోష్యం చెప్పారు. తమ చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టారు. కానీ మధ్యతర..బెయిల్ తో ప్రజల్లోకి తిరిగి చంద్రబాబు తిరుగుతున్నారని కొనియాడారు.జగన్ అవినీ తి , అక్రమాల కేసులకు సంబంధించి 3000 సార్లకు పైగా కోర్టుకు వెళ్లకుండా అధికారం పేరుతో. పిటీషన్లు పెట్టుకున్నారని ఆరోపించారు. వైకాపా పాలన లోకి వచ్చిన మొదటి రోజే ప్రజావేదిక ను కూల్చారని,ఆనాడే చంద్రబాబుపై ఉన్న నేడు పెట్టిన అవినీతి కేసులను ఎందుకు పెట్టలేదని ప్రశ్నిం, చారు. రానున్నది తెలుగు దేశం., జనసేన ల ప్రభుత్వమేనని ఆశాభం వ్యక్తం చేశారు ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నగర నాయకులు మహేష్ యాదవ్, ప్రకాష్ , భాస్కర్ , నందగోపాల్ ,చందు,ప్రశాంత్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మామండూరు "జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్"లో ఇ-ఆన్‌లైన్ డ్రా ద్వారా ప్లాట్లు కేటాయింపు

---- 90 ప్లాట్లకు 266 మంది దరఖాస్తు ----

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా చంద్రగిరి - బెంగుళూరు ఆరు లైన్ల జాతీయ రహదారికి సమీపంలో రూపుదిద్దుకున్న "జగన న్న టౌన్ షిప్"(ఎమ్ఐజి లేఔట్)లో ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ సాగింది. శుక్రవారం తుడా కార్యాలయం వేదికగా వీసీ హరికృష్ణ, ఇతర విభాగాధిపతుల సమక్షంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ ఇ- ఆన్ లైన్ డ్రా నిర్వహించారు. మొత్తం 90 ప్లాట్లకు 266 మంది దరఖాస్తు చేసుకున్నారని వీసీ పేర్కొ న్నారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులకు 9 ప్లాట్లు, పెన్షనర్లకు 5 ప్లాట్లు కేటాయింపు జరిగిందన్నారు. అలాగే జనరల్ కేటగిరీలో 76 మందికి కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సమాచారం ఆయా లబ్ధిదారులకు చరవాణికి సమాచారం వస్తుందని తెలిపారు. ఇ- ఆన్ లైన్ డ్రా ద్వారా ఎంపిక కాబడ్డ లబ్ధిదారులు 30 రోజుల్లో ప్లాట్ కు చెల్లించాల్సిన మొత్తం ధర చెల్లించినట్లైతే నిబంధనల మేరకు 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్లాట్ ఎంపిక కానీ వారికి ధరకాస్తుకు చెల్లించిన 10 శాతం మొత్తం నెల రోజుల్లో వారివారి అకౌంట్ లకు జమ కాబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు తుడా కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో తుడా ప్రణాళిక విభాగం అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఇతర విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 4,5 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో బిఎల్ఓలు

ఓటరు నమోదు, సవరణలకు అవకాశం : ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి : ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 మేరకు ఎన్నికల కమిషన్ గత మాసం తేది 27 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడం జరిగిందని ఆమేరకు ఈనెల 4,5 తేదీల్లో శని,ఆది వారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి చంద్రగిరి నియోజక వర్గం పరిధిలో 395 పోలింగ్ కేంద్రాల్లో జాబితా అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి ఇ ఆర్ ఓ మరియు తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా మేరకు ఓటర్లు 3,00,940 మంది, సర్వీస్ ఓటర్లు 410 వున్నారని ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ప్రత్యేకంగా ఈ నెల 4,5 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు బి ఎల్ ఓ లు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటరు నమోదు , సవరణలకు, తొలగింపులకు సంబంధించిన ఫారమ్స్ 6, 6ఎ, 7, 8 అందుబాటులో ఉంటాయని తెలిపారు. నియోజకవర్గంలోని ఓటర్లు తప్పనిసరి జాబితా సరిచుసుకోవాలని, రానున్న జనవరి 2024 కు 18 సంవత్సరాల వయస్సు నిండినున్నవారు తప్పనిసరి ఓటు నమోదు చేసుకోవాలని, యువ ఓటర్లు కీలకమని సూచించారు.

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం మాజీ కేంద్రమంత్రి మరియు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి శుక్రవారం కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ .వెంకటేశు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్. వి .కృష్ణారెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ జన్మస్థల శివాలయ పునర్నిర్మాణ భూమి పూజ

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని అనుప్పల్లి పంచాయితీ రేఖలచేను గ్రామంలో ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో సమరసతా సేవా ఫౌండేషన్ సహకారంతో శ్రీ జన్మస్థల శివాలయం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ 101మంది వేద పండితుల చే యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహించారు. అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహాయ సహకారంతో ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థా పకులు ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణంతో ఈ ప్రాంతం అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవాలని సంకల్పించామని తెలిపారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుళ్లూరు విష్ణు మాట్లాడుతూ, ఈ ప్రాంతం యొక్క స్థలపురాణాన్ని బట్టి ఇది ఎంతో పవిత్రమైన ప్రాంతంగా రూపుది ద్దుకుంటుందని, ఒక గొప్ప పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ ఆలయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు శివాలయం మరో శ్రీశైల క్షేత్రంలా ప్రశాంతంగా భక్తి భావంతో ఉండేందుకు ప్రతిఒక్కరూ తనకు తోచిన సహాయం అందించగలరని కోరారు శ్రీ జన్మస్థల శివాలయం ట్రస్ట్ చైర్మన్ కొర్లగుంట గురునాథరెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, అనుప్పల్లి సర్పంచ్ శాంభయ్య యాదవ్, దొరస్వామి రెడ్డి, వెదురుకుప్పం ఎంపీపీ నాగ రాణి హేమ సుందర్ రెడ్డి, సమరసిత సేవా ఫౌండేషన్ చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు చెందిన ప్రముఖులు, భక్త మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుమతి రెడ్డి, సంకల్ప హాస్పిటల్ బండ్ల సోమేశ్వర్, జన్మస్థల శివాలయ ట్రస్ట్ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, భక్తులు,పాల్గొన్నారు.

ఎస్విసిఈలో జేఎన్టీయూ అంతర విశ్వవిద్యాలయ రాష్ట్రస్థాయి ఆర్చరీ ఎంపికలు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో జేఎన్టీయూ అనంతపురం, ఎస్వి కళాశాల క్రీడా శాఖ సంయుక్త పర్యవేక్షణలో అంతర్ విశ్వవిద్యాలయ విలువిద్య పోటీల కొరకు ప్రతిభ కలిగిన క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. యూనివర్సిటీ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ ఎంపికలకు కొరకు హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన ఎంపికలలో భాగంగా ఎస్వి సిఈ కి చెందిన మొదటి సంవత్సరం సిఎస్ఎం విభాగానికి చెందిన విద్యార్థి శ్రీ రోహిత్ , ఎస్విఈసి కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన తృతీయ సంవత్సర విద్యార్థిని మోన్విత తమ విశేష ప్రతిభను కనబరిచి ఈ పోటీలకు ఎంపికైనట్లు జేఎన్టీయూ క్రీడా మండలి కార్యదర్శి జ్యోతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి చిత్తూరు జిల్లా ఆర్చరీ కోచ్ టీ. ధనుంజయులు, జిల్లా కార్యదర్శి పి.వి.రమణ ,జెఎన్టియు క్రీడా మండల కార్యదర్శి జ్యోతి రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి హాజరై వివిధ ప్రాంతాల నుండి ఎంపిక కొరకు హాజరైన క్రీడాకారులను అభినందించారు. వివిధ క్రీడా అంశాలలో నైపుణ్యం కనబరిచిన క్షేత్రస్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదగాలని అందుకు తగిన నిరంతర సాధన అవసరమని వక్తలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపికలలో ఎస్విసిఈ విద్యార్థులే కాకుండా నెల్లూరు ఎన్.బి.కె.ఆర్ ,అన్నమాచార్య, కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యానికి సుశిక్షితులైన వ్యాయామ శిక్షకులతో కూడిన బృందం నిత్యం పాటుపడుతున్నదని అందుకు తగిన సౌకర్యాలను, ప్రోత్సాహాలను కళాశాల యాజమాన్యం అందిస్తుందని తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పి. చెన్నయ్య ,బీ. పార్వతి, ఎం. విజయలక్ష్మి, మోహన్ బాబులు నిరంతర కృషి వల్ల మరియు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బి. కిషోర్ నాయక్ ప్రత్యేక శ్రద్ధ వలన తమ కళాశాలకు చెందిన పలువురు క్రీడాకారులు యూనివర్సిటీ స్థాయిలో క్రీడలలో రాణిస్తున్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ,సిబ్బంది ,యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

దర్యాప్తు ముందుకు కదలని మన్నార్ కుమార్ మృతి కేసు

నిందితులను అదుపులోకి తీసుకోకపోవడంపై బాధితురాలు ఫిర్యాదు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం రాచపాలెం గ్రామంలో నివసిస్తూ 7 నెలల క్రితం మృతిచెందిన మన్నార్కుమార్ కేసు దర్యాప్తు ముందుకు కదలక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుకు సంబంధించి శ్రీసిటీ పోలీస్ అధికా రులు లోతైన దర్యాప్తు జరపడంలో మీనమేషాలు లెక్కించడం పట్ల బాధితులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.కేసు నమోదు చేసి ఆరు నెలలపైబడిన ఇప్పటివరకు ఆరోపణ ఎదురుకుంటున్న నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది.పెద్ద ఈటిపాకం పంచాయతీ రాచపాలెం గ్రామానికి సమీపంలో కోణాక్షమ్మ ఆలయ హుండీ సొమ్ము విషయంపై మన్నార్ కుమార్ గుడి పూజారిని ప్రశ్నించడంతో వివాదం ముదిరింది.ఈ నేపథ్యంలో 2023 ఫిబ్రవరి 26 తేదీన పూజారి ఆలయ వద్దకు రమ్మని చెప్పడంతో కుమార్ అదే రోజు సాయంత్రం ఆలయం వద్దకు చేరుకు న్నారు.అక్కడ హుండీ సొమ్ము వివాదంపై వాగ్వాదం పెరగడంతో జీవించుకోలేని 6 మంది గ్రామ పెద్దలు కుమార్ పై దాడికి పూనుకున్నట్టు బాధితురాలు గౌరీ ఆరోపిం చింది.ఈ క్రమంలోనే నిందితుల్లో ఒకరు కుమారును కర్రతో మెడ వెనుక బలంగా కొట్టడంతో కింద పడిపోయారు.దీంతో ఆలయ పూజారి బుజ్జమ్మ నీళ్లు తాగించిన తాగకపోవడంతో అక్కడ నుంచి ఆమె పరారయ్యారు.చీకటి పడుతుండగా గ్రామస్తులు దీన్ని గమనించి సమాచారాన్ని కుమార్ కుటుంబ సభ్యులకు అందించారు.వెంటనే ఆలయం వద్దకు చేరుకొని కుమార్ను సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. అయితే అక్కడ పరిస్థితి విషమించడంతో తమిళనాడు చెన్నై జనరల్ ఆస్పత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ 2023 మార్చి 4వ తేదీన కుమార్ మృతి చెందారు.కానీ తన బర్తది సహజ మరణమేనని తొలత భావించిన భార్య గౌరీకి తర్వాత అసలు విషయం బయటపడింది.బలంగా కొట్టడం వల్లే కుమార్ చనిపోయాడే తప్ప, సహజ మరణం కాదంటూ నిందితుల్లో ఒకరు స్పష్టం చేయడంతో దీనిపై కుటుంబ సభ్యులు రంగంలోకి దిగారు. దీనిపై శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో 2023 మార్చి 7వ తేదీన బాధితురాలు గౌరీ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో తన భర్తను చంపింది ఆరు మంది నిందితులని ఆరోపించారు.అయితే ఫిర్యాదు ఇచ్చి నెలన్నర పూర్తయిన కేసు నమోదు చేయడంలో శ్రీసిటీ పోలీసులు నాన్చుడు ధోరణి అవలంబించడంతో మళ్లీ బాధితురాలు గౌరీ దీనిపై జిల్లా ఎస్పీకి స్పందన ద్వారా ఫిర్యాదు చేసింది.ఈ నేపథ్యంలోనే మే నెల తొమ్మిదో తేదీన శ్రీసిటీ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే నిందితులను అదుపులోకి తీసుకోకపో వడంతో బాధిత వర్గాలు శ్రీసిటీ పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.అయినా కూడా ఒక అడుగు కూడా ముందుకు కదల లేకపోవ డంతో చివరకు న్యాయం కోసం జిల్లాఎస్పీకి,డిఐజి,ఎస్సీఎస్టీ కమిషన్,మహిళా కమిషన్, హ్యూమన్ రైట్స్కి పోస్టు ద్వారా దీనిపై ఫిర్యాదు పంపినట్టు బాధితురాలు గౌరీ వివరించారు.కాగా రాచపాలెం గ్రామంలో మృతి చెందిన కుమార్ కేసుకు సంబంధించి శ్రీసిటీ డిఎస్పి జగదీష్ నాయక్ వివరణ కోరగా ఈ కేసులో కుమారును కొట్టి చంపినట్టు ఎలాంటి ఆధారాలు లేవన్నారు.మద్యం అధికంగా సేవిస్తూ సేవిస్తూ మృతి చెందారే తప్ప బాధితు రాలు ఆరోపించినట్లు కొట్టి చంపినట్టు ప్రాథమికంగా ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని ఆయన తేల్చి చెప్పారు.

ఘనంగా ఆనంద టెక్స్ టైల్స్ రెడీమేడ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి లో గాంధీ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన టెక్స్ టైల్స్ షోరూంను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు... ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ సినీనటి కామ్నా జెత్మలానీ. ముఖ్య అతిథులుగామేయర్ డాక్టర్ శిరీష.. డిప్యూటీ మేయర్ భూముల అభినయ రెడ్డి .. కార్పొరేటర్ పొన్నాల చంద్ర హాజరై ఆనంద షోరూమును ప్రారంభించారు... ఈ సందర్భంగా ప్రముఖ సినీనటి కామ్నా జెత్మలానీ మాట్లాడుతూ ..శ్రీవారి పాదాల చెంత ఆధ్యాత్మిక నగరం నడిబొడ్డున అన్ని రకాల ఆకర్షణీయమైన అధునాతనమైన డిజైన్ల వస్త్రాలతో కూడిన షోరూమ్ ను ఏర్పాటు చేసి.. తిరుపతి జిల్లా ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు.. ఆనందలో అద్భుతమైన ఆకర్షణ నీ మైన వస్త్రాలు అన్ని రకాల వర్గాల వారికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు... వస్త్రాలయంలో పేరుగాంచిన ఆనంద టెక్స్ టైల్స్ ప్రారంభోత్సవానికి తాను హాజరవడం ఆనందదాయకమన్నారు... వస్త్ర లావిక్రయంలో ఎంతో అనుభవం ఉన్న ఆనందా టెక్స్ టైల్స్ షోరూమ్ లు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏర్పాటు చేసి ప్రజలందరికీ అందుబాటులో తేవాలని ఆకాంక్షించారు.. ఆనందాలో వస్త్రాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు... ఆనంద టెక్స్ టైల్స్ షోరూమ్ అధినేత లు ఇలయ వర్షన్.. సుధా దంపతులు మాట్లాడుతూ.. ఇప్పటికే చిత్తూరు పట్టణంలో సుదీర్ఘకాలంగా తమ షోరూమ్ ద్వారా సరసమైన ధరలతో ఆదునాతనమైన వస్త్రాలు అందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నామని తెలిపారు... తిరుపతి జిల్లా ప్రజలకు సైతం తమ సేవలు అందుబాటులోకి తేవాల నే ఉద్దేశంతో తిరుపతి నగరంలో ఏర్పాటు చేశామన్నారు.... తమ షో రూమ్ లో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరు మెచ్చే ఆకర్షణీయమైన వస్త్రాలు సరసమైన ధరలలో లభిస్తాయని అన్నారు.... షోరూము ప్రారంభం తో పాటు దీపావళి పండుగను పురస్కరించుకుని కొనుగోలుదారులకు బంపర్ ఆఫర్లు కల్పిస్తున్నట్లు తెలిపారు... ప్రతి 1000 రూపాయల కొనుగోలుపై గిఫ్ట్ కూపన్లు అందించి దీపావళి రోజున లక్కీ డ్రిప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి. విలువైన బహుమతులు అందజేస్తామన్నారు... ప్రథమ బహుమతిగా రెండు స్కూటీలు ...ద్వితీయ బహుమతిగా మూడు బంగారు రింగులు ...తృతీయ బహుమతిగా ఐదు బంగారు నాణ్యాలు ...అందించనున్నట్లు తెలిపారు.. అలాగే 10 స్మార్ట్ టీవీలు... 20 స్మార్ట్ ఫోన్లు ..30 ప్రెజర్ కుక్కర్స్ .విజేతలకు అందించినట్లు తెలిపారు... ఈ ఆఫర్ నవంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు... ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు... ప్రముఖ సినీనటి కామ్నా జెత్మలానీ ఆనంద టెక్స్టైల్స్ ప్రారంభానికి విచ్చేయడంతో అభిమానులు ప్రజలు ఎగబడ్డారు దీనితో షో రూమ్ వద్ద జన సందడి నెల కొనింది.. తమ అభిమాని నటితోసెల్ఫీలు దిగేందుకు మహిళలు అభిమానులు హెూరే త్తారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా ఖాద్రీ నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గా సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల మండల ప్రభుత్వ ఖాజీ మునీర్ అహ్మద్ తదితరులు శుక్రవారం తిరుపతిలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఖాజీ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇంతకు ముందు రాష్ట్ర ఖాజీ అసోసియేషన్ అధ్యక్షులు గా కొన సాగుతున్న ఖాద్రీ ని రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు రాష్ట్ర విద్యుత్ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లకు ముస్లిం ల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ముస్లిం మైనార్టీ లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా అవకాశం కల్పించడం సానుకూల పరిణామని ఆయన పేర్కొన్నారు నూతన వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కు మండల పరిధిలోని మసీదులు, ఈద్గాలు, మరియు శ్మశానాల కు సంభందించిన భూములపై ముస్లింలు ఎదుర్కొంటున్న మస్యల ను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సంభందిత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఏపీఎస్ఆర్టీసీ పార్సెల్ డోర్ డెలివరీపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర - పుంగనూరు: ఏపీఎస్ ఆర్టీసీలో ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 25వ తేదీ వరకు జరుగు తున్న పార్సెల్ డోర్ డెలివరీ ప్రచార మహోత్సవంలో భాగంగా చిత్తూరు జిల్లా ప్రజా రవాణా అధికారి టి రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం రోజున పుంగనూరు డిపో కార్గో మరియు పార్సిల్ విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన పుంగనూరు డిపో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ లో ఉన్న కార్గో మరియు పార్సిల్ విభాగాన్ని అభివృద్ధి చేసిన విధంగా పార్సెల్ డోర్ డెలివరీ అభివృద్ధి చేసే విధంగా వ్యాపారస్తులు దుకాన్దారులు ప్రయాణికులకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని కోరడం జరిగింది అలాగే హెచ్ ఎస్ డి ఆయిల్ కిలోమీటర్లు పెంచి ఖర్చు తగ్గించాలని సూచించడం జరిగింది ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా డ్రైవర్లు సురక్షితంగా ప్రయాణికులు గమ్యస్థానం చేర్చాలని సూచించడం జరిగింది ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి ఏపీఎస్ఆర్టీసీ ప్రతిష్టతలు పెంచాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు సుధాకరయ్యా గ్యారేజ్ సూపర్వైజర్ పి రాధాకృష్ణ ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏండీహెచ్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: స్వచ్ఛంధ సంస్థలు సౌండ్ సిస్టంను ప్రభుత్వ పాఠశాలలకు అందించడం అభినందనీయమని కత్తెరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.హేమారెడ్డి అన్నారు. శుక్రవారం కోటకు చెందిన ఎండీహెచ్ ఎడ్యుకేషన్ చారిటీబుల్ స్వచ్ఛంద సంస్థ రూ.35 వేలు విలువ చేసే సౌండ్ సిస్టంను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలకు వితరణలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అతి చిన్న వయసులో ఇంతటి సేవా దృక్పథాన్ని అలవర్చుకున్న పవన్ కళ్యాణ్ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతర సౌండ్ సిస్టంను పాఠశాల హెచ్ఎంకు అందించారు. అదే విధంగా పాఠశాల హెచ్ఎం హేమారెడ్డి దాతలను దుశాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్ డాక్టర్ శేఖర్ ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, విశ్వనాధనారాయణ. సుదర్శనరాజు, సుజల,సత్యవతి, ఆక్కారిబాబు, భీమారావు, చలపతిరావు, శేఖర్, మధు, తిరుమలేశం రవి మోహన మురళీ, శ్రీనివాసులు, హరి పలువురు పాల్గొన్నారు.

ఈ ఎమ్మెల్యే మాకొద్దు

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాకొద్దు అని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఈయనకు టికెట్ కేటాయించడం తమకు ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదని ఈయన గెలుపు కోసం సహకరించే ప్రసక్తే లేదని నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఆ పార్టీ నాయకులు తెలియజేశారు. శుక్రవారం మండలంలోని తుంబకుప్పం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు విద్యాసాగర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు నియోజకవర్గంలోని అన్ని మండలాలలోనూ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శించారు. కేవలం ధన సంపాదనే ధ్యేయంగా ఆయన పదవులను తనకు నచ్చిన వ్యక్తులకు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు .తొలి నుండి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోకుండా అగౌరవపరు స్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు .కాణిపాకం ఆలయ వ్యవహారాలలో అతిగా తల దూర్చి ఆలయ పవిత్రతను కూడా మంటగలుగుతున్నట్లు విమర్శించారు. తాము ముఖ్యమంత్రి జగన్ కు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి విధేయులుగానే ఉంటామన్నారు అయితే ఎట్టి పరిస్థితులలో నూ ఎమ్మెస్ బాబు కు తిరిగి మరల ఎమ్మెల్యే గా టికెట్ కేటాయించడం చేస్తే తాము ఆయనకు సహకరించమని తేల్చిచెప్పారు . నియోజకవర్గ పరిధిలోని ఎవరినైనా అభ్యర్థిగా నెలపాలని ముక్తకంఠంతో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజియన్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి, బంగారుపాళ్యం మాజీ ఎంపీపీ సుగుణాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృపాసాగర్ రెడ్డి, గుండ్లపల్లి ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి, నాయకులు దయాసాగర్ రెడ్డి, చిట్టిబాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి, వెంకట ముని, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆహార ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి కావాలి

---- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ----

విశాలాంధ్ర -చిత్తూరు : భారతదేశంలోని ఆహార ఉత్పత్తులు ప్రపంచ దేశాలకు ఎగుమతి అయ్యేవిధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు కృషి చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. శుక్రవారం చిత్తూరు జిల్లా డి.ఆర్.డి.ఏ. అద్వర్యంలో యన్.ఐ.సి. సెంటరు నందు జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రపంచ ఫుడ్ ఆర్గనైజేషన్ కార్యక్రమ ంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం ఎఫ్ఎం ఈ పథకం ద్వారా ఒక లక్ష మంది మహిళలకు రూ. 380 కోట్లు మహిళా లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ తరపున 12,450 మంది లబ్ధిదారులకు రూ. 49.80 కోట్లు మహిళా లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేశారు. చిత్తూరు జిల్లాలో 2022-2023 మరియు 2023-2024 సంవత్సరము గాను 1,679 మందికి రూ. 6.71 కోట్లు మహిళా లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రతి మహిళ వారి వారి రంగాలలో ప్రపంచములోనే అగ్రగామిగా ఉండాలని మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రపంచ దేశాలకు మన ఉత్పతులను పెద్ద మొత్తంలో ఎగుమతి చేయాలన్నారు. ఈ కార్యక్రమము నకు వర్చువల్ విధానం లో చిత్తూరు జిల్లా డిఆర్డి ఏపిడి తులసి, చిత్తూరు తిరుపతి డి.పి.యం.లు రవి, టి.మధుసూదన్, పి.నాగేశ్వర్ రావు ఆదినారాయణ, ఎ.పి.యం.లు సాంబశివ ,జ్యోతి పీఎం ఎఫ్ఎంఈ లబ్ధిదారులు, స్వయం సహాయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దసరా పండుగ పూజలో పాల్గొన్న జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం దసరా పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి చిత్తూరు జడ్పీ చైర్పర్సన్ శ్రీనివాసులు గారు పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ గారు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు తీసుకున్నారు అనంతరం మండల వైయస్సార్సీపి ముఖ్య నాయకులతో వివిధ అంశాల పై చర్చించారు వారు మాట్లాడు తూ మండ లంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలోనూ ఎక్కడా జాప్యం జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు సకాలంలో అందేలా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప జడ్పిటిసి సుష్మ బాగా రెడ్డి వైస్ ఎంపీపీ జీడి బాబు అంజమ్మ వైసిపి పార్టీ మండల కన్వీనర్ బాగా రెడ్డి సింగల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి కో ఆప్షన్ రహీం తుల్లా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్ మోహన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది వెలుగు ఆఫీస్ గ్రంధి మండల సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం

---- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ----

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. శుక్రవారం చిత్తూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం నిధులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. బెంగళూరు చెన్నై జాతీయ రహదారికి 920 కోట్లు, చిత్తూరు తర్చూరు జాతీయ రహదారికి 3840 కోట్లు, బెంగళూరు చెన్నై జాతీయ రహదారికి 17 930 కోట్లు, కేంద్ర ప్రభుత్వం కేటాయించి రోడ్లు నిర్మాణ పనులు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని రోడ్లు నిర్మించిందో తెలపాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్రం పక్కదారి పటిస్తున్నట్లు ఆరోపించారు. చిత్తూరు జిల్లాలోని సహకార దెయిరిని ఎన్నికల సందర్భంగా తెరిపిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేడు అమూల్ సంస్థకు అప్ప చెప్పడంలో మర్మ మేమి టనే అని ప్రశ్నిం చారు . సహకార చక్కెర ఫ్యాక్టరీ కి సంబంధించి ఆస్తులను అమ్మే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు . జిల్లా కేంద్రమైన చిత్తూరులోని రైల్వే స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఆధునికరించే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు . నేడు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తమయాయని దుయ్యపట్టారు. అభివృద్ధిని పట్టించుకోక దిశా నిర్దేశం లేని పాలన నేడు రాష్ట్రంలో కొనసాగు తున్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నేతలు జగదీశ్వర్ నాయుడు, దుర్గా రామ కృష్ణ ,వెంకటేశ్వర చౌదరి ,రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

మండల వైసీపీ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పుంగనూరు: వైసీపీ యువ నాయకుడు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ప్రధాన అనుచరుడు వైసిపి యువలోకానికి ఆప్తమిత్రుడు పిచ్చుగుండ్లపల్లి రాజశేఖర్ రెడ్డి నీ వైయస్సార్ రాష్ట్ర పార్టీ మండల కన్వీనర్‌గా నియమించడంతో ఆయనను శుక్రవారం రోజున బోయ కొండ చైర్మన్ నాగరాజు రెడ్డి కమిటీ సభ్యులు రాజేష్ సూరి తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సంద ర్భంగా బోయకొండ చైర్మన్‌నాగరాజురెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాలతో మండల కన్వీనర్‌గా ఎంపికైన రాజశేఖర్ రెడ్డి రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం సాయి శక్తుల పని చేయాలని సూచించడం జరిగింది బోయకొండ అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పద వులు పొందాలని కోరు కోవడం జరుగుతున్నది అన్నారు ఈ కార్యక్ర మంలో బోయకొండ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషిచేద్దాం

విశాలాంధ్ర - కార్వేటినగరం: విద్యార్థులు అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవినీతి నిర్మూలన, జవాబుదారీతనం, చిత్తశుద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రతి పనికి లంచం ఇవ్వడం, తీసుకోవడం అనావాయితీగా మారుతోందని, దీన్ని మార్చాలంటే విద్యార్థులతో సాధ్యమని తెలిపారు. అవినీతి రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సినవసరం ఎంతైన ఉందని చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థులు, కళాశాల సిబ్బంది చేత అవినీతి నిర్మూలిద్దాం-సమాజ సమగ్రతకు కృషి చేద్దాం అంటూ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త విధానంలో గదులు ఖాళీ చేసిన గంటలోపు కాషన్ డిపాజిట్ రిఫండ్

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలో శ్రీవారి దర్శనార్థం విచ్చేసి యుపిఐ విధానంలో చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు వారు గదులు ఖాళీ చేసిన ఒక గంటలోపు కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు చేసి గదులు పొందిన భక్తులకు 3 నుంచి 7 పనిదినాలలోపు వారి ఖాతాలకు కాషన్ డిపాజిట్ మొత్తం జమ చేస్తున్నామని తెలిపారు. ఈ సమాచారం ధ్రువీకరించుకోకుండా కొందరు భక్తులు కాల్ సెంటర్లకు ఫోన్లు చేసి, అధికారులకు మెయిళ్లు పంపుతున్నారని, భక్తులు తమ బ్యాంక్ స్టేట్‌మెంట్లను పరిశీలించుకుని కాషన్ డిపాజిట్ మొత్తం రీఫండ్ కాకపోతేనే సంప్రదించాలని కోరారు.రీఫండ్ కోసం కొందరు భక్తులు సొమ్ము చెల్లించిన బ్యాంకును కాకుండా మరో బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తప్పుగా సరిచూసుకుంటున్నారని, ఎస్ఎంఎస్‌లో సూచించిన విధంగా 3 నుండి 7 రోజులు వేచి ఉండడం లేదని వివరించారు. మరికొందరు టీటీడీ నిబంధనల ప్రకారం గది ఖాళీ చేయడం లేదని, వెరిఫికేషన్ కోడ్ సబ్‌మిట్ చేయకపోవడం, ఫొటో సరిపోలకపో వడంతో రీఫండ్ జనరేట్ కావడం లేదని వివరించారు.

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీలో మాజీ మంత్రివర్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం మరియు బాబు షూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించారు. బొమ్మిదొడ్డి,నీళ్లకుంట, నాగమంగలం,షికారి కాలనీ,ఎంబిఎస్ కాలనీ,సిల్క్ ఫార్మ్ బోడిరెడ్డిపల్లి, బోడిరెడ్డిపల్లి కాలనీగడ్డూరులలో ఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలతో వ్యక్తిగతంగా ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులపై ఆయన ఆరా తీశారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా అందరిని అభ్యర్థించారు. తాము అధికారం చేపట్టిన అనంతరం సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇలా ఉండగా ఆయన పర్యటించిన ప్రతి ప్రాంతంలోనూ ఆయనకు ప్రజలు ఘన స్వాగతం తెలియజేశారు. పర్యటన ఆద్యంతం మహిళల మంగళహారతులు, జననీరాజనాలు, యువకుల జేజేలతో హెూరెత్తుతుంది. ఈ కార్యక్రమాల్లో పలమనేరు పట్టణ టీడీపీ నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు స్పందించండి

విశాలాంధ్ర - పలమనేరు : చిత్తూరు నగరంలో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బిజెపి రాష్ట్ర అధ్యక్షరాలు పురందేశ్వరికి పలమనేరు పట్టణ బిజెపి అధ్యక్షులు అబ్బూరి తాతయ్య రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి స్మశానం గురించి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె వెంట నే స్పం దించి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియ జేశారు. పట్టణంలో హిందూ స్మశాన పూర్వీకుల నుండి 5 ఎకరాల 37 సెంటు రుద్ర భూమి ఉన్నది. అదికూడా దుర ఆక్రమ ణలకు గురి కాకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలనిఆమె కోరారు. గత సంవత్సర కాలంగా ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవ డంలేదని ఆయన తెలిపారు.ఇకనైనా స్పందించి అధి కారులుఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్య ఏదైనా... సత్వర పరిష్కారం

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన "జగనన్నకు చెబుదాం" గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకీట్ గౌడు జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థా యి అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాలు అందుకోవడంలో మీకు ఏమైనాఇబ్బం దులున్నాయా? అయితే రండి జగనన్నకు చెబుదాం. 1902 నెంబర్‌కి ఫోన్ చేస్తే చాలు, మీ సమస్య ఏదైనా సరే.. ఇట్టే పరిష్కరిస్తారు. ఇది ఏ సీఎం కూడా చేయని సాహసం.. ఏ పొరుడూ గతంలో చూడని పాలనా విప్లవం.. ప్రజాస్వామ్య చరిత్రలోనే ప్రభంజనమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు పై అక్రమ కేసులు దారుణం

-2024లో బాబు సీఎం కావడం ఖాయం

- టిడిపి జీడీ నెల్లూరు ఇంచార్జి థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : జాతీయ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడం దారుణమని వీడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. శిఖరం మండలంలోని సెట్టిగుంట యానాది కాలనీలో భవిష్యత్ గ్యారెంటీ బాబు బాబు షూరిటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి భవిష్యత్ గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలకు టిడిపి పార్టీ మహానాడులో ప్రకటించిన పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. 2024లో బాబు సీఎం కావడం అని తెలిపారు. వైసిపి ఎన్ని ఫోటోలు చేసిన జైలు నుంచి బాబు కడిగిన ఆణిముత్యంలో బయటకు రావడం ఖాయమన్నారు. వైసిపి ప్రభుత్వం మద్యం, అక్రమ ఇసుక రవాణా ,అవినీతితో కోరికపోయిందని ఆరోపించారు. ఎక్కడ చూసినా దౌర్జన్యం తప్ప అభివృద్ధి శూన్యమని టిడిపి జనసేన సమ్మేళనంతో రాష్ట్రంలో వైసిపి అడ్రస్ గల్లంతు తవుతుందని ఆరోపించారు. పేదల మిత్తిన లక్షల కోట్లు అప్పు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మన ఇంటికి మన డాక్టర్ థామస్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని వివరించారు.అదేవిధంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి అమ్మఒడి ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, చిత్తూర్ పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా తెలుగు యువత కార్య దర్శి బిగల రమేష్,టిడిపి నాయకులు దాము,శేషాద్రి, మనోవ, దేని యల్, త్యాగ రాజు,వాసుదేవరెడ్డి,దాసరి గణేష్,లక్ష్మీరాజు, పరంధాం, హేమంత్ రెడ్డి,రామచంద్ర రాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో ఉచిత అన్నదానాన్ని ప్రారంభించిన చైర్మన్

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు శుక్రవారం ఉచిత అన్నదానాన్ని పాలకమండలి చైర్మన్ నాగరాజా రెడ్డి చేతుల మీదుగా భక్తులకు అందరికీ ఉచిత భోజన వసతి అందరికీ అందాలని ఆయన ఆదేశించారు బోయకొండలో ప్రతి శుక్రవారం రాహుకాల అభిషేక పూజలు జరుగుట ఆనవాయితీగా వస్తున్నది పూజలకు పాల్గొనే వాళ్లు అమ్మవారిని దర్శించుకోవడానికి కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో శుక్రవారం పూజకు పాల్గొంటారు అర్చకులు ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని అలంకరణ ఉంటుంది. అలా ఈ ఓ చంద్రమౌళి బోయకొండ కొచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు తాగునీరు అందరికీ అందేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు రాజేష్ పవన్ కుమార్ రజిని భారతి బుడ్డమ్మ నీరజ లక్ష్మీదేవి భాస్కర్ రెడ్డి హైమావతి రామదాసు తదితరులు మరియు అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ దాము రాజన్న చిన్న గంగిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు : కృత్రిమ చేతులను వచ్చే నెల 10వ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరిలో అందించడం జరుగుతుందని చిత్తూరు జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సంచాలకులు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు .ఎల్లెన్ మెడోస్ టపోస్థటిక్ హ్యాండ్ ఫౌండేషన్ వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి వారిచే దివ్యాం గులకు కృత్రిమ చేతులను గుంటూరు జిల్లాలోని మంగళగి రిలో క్యాం పు నిర్వహించి కృత్రిమ చేతులు ఉచితముగా పంపిణీ చేను న్నట్లు పేర్కొన్నారు. ఈ కృత్రిమ చేతులు అధునాతనమైన, తేలికైన, సులభ ముగా ధరించగలిగి అనుకూలముగా ఉన్నట్లు వివరించారు. దివ్యాం గులు ఈ కృత్రిమ చేతులు పొందుటకు అర్హులని. రూ.36 వేల రూపా యల విలువ చేసే ఈ కృత్రిమ చేతులు పూర్తిగా ఉచితముగా పంపిణీ చేయబడినని తెలిపారు.ఆసక్తి గల దివ్యాంగులు ముందస్తుగా 7207403150 ఈ ఫోన్ నెంబర్ కు సంప్రదించి వివరాలను నమోదు చేసుకొనవలసినదిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

జగనన్నకు కృతజ్ఞతలు చెప్పిన ఆటోవాలా

విశాలాంధ్ర -సదుం : సదుం మండల పరిధిలోని పలువురు ఆటోవాలాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జన్మోహనరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం ఆటో వాళ్లకు పది వేల రూపాయల ను ఆర్థిక సహాయంగా వారి బ్యాంక్ అకౌంట్‌లకు వెయ్యడం జరిగింది .అందుకు వాళ్లు శుక్రవారంనాడు జగన్ చిత్ర పటానికి పాలాభిషకం చేశారు. అనంతరం నడిగడ్డ సచివాలయానికి గుర్తుగా ఒక గడియారంను, మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల చిత్ర పటాలను అందజేశారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు

గీతాజయంతి సందర్భంగా డిసెంబరు 17న శ్రీ మద్భగవద్గీత కంఠస్తం పోటీలు

విశాలాంధ్ర -తిరుమల : టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులతోపాటు తిరుపతి జిల్లాలోని ఇతర పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత 3వ అధ్యాయం "కర్మ యోగం" లో కంఠస్తం పోటీలు జరుగనున్నాయి. డిసెంబరు 17న ఉదయం 9 గంటలకు తిరుపతిలోని అన్నమాచార్య కళామం దిరంలో ఈ పోటీలు నిర్వహిస్తారు.6, 7 తరగతుల విద్యార్థులకు, 8, 9 తరగతుల విద్యార్థులకు వేరువేరుగా ఈ పోటీలు నిర్వహిస్తారు. ఇందు కోసం ఆయా పాఠశాలల యాజమాన్యం ప్రతిభ గల ఐదుగురు విద్యార్థుల వివరాలను డిసెంబరు 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అన్నమాచార్య కళామందిరంలో లేదా హిందూ ధార్మిక సంస్థల కార్యాలయం(శ్వేత)లో సమర్పించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలకు 9676615643 నంబరులో సంప్రదించ గలరు. అదేవిధంగా, భగవద్గీతలోని 700 శ్లోకాలు వచ్చిన వారికి 18 సం.ల లోపు వారికి ఒక విభాగంగాను, 18 సం.రాలు పైబడినవారికి మరో విభాగంగాను పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ. 1000/-, రూ.750/-, రూ.500/- నగదుతోపాటు ప్రశంసాపత్రం అందిస్తారు.

ఓటు నమోదు ప్రక్రియపై 4,5 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నవంబర్ 4,5, తేదీలలో డిసెంబర్ 2,3 తేదీలలో ఓటు నమోదు ప్రక్రియపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సత్యవేడు తహసిల్దార్ షేక్ జరీన పేర్కొన్నారు.శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.అలాగే మార్పులు చేర్పులు కూడా చేసుకోవచ్చన్నారు.కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం 6ను పూరించి సమర్పించాలన్నారు.మార్పుల కోసం,ఓటు ఒక చోట నుంచి మరొక చోటికి బదిలీ కోసం ఫారం 8ను సమర్పించాల్సి ఉందన్నారు. ఆయా పోలింగ్ బూతు ప్రాంతాల వద్ద సంబంధిత బిఎల్వోలు ప్రత్యేక డ్రైవ్లో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.2023 డిసెంబర్ 26వ తేదీతో ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుంది అన్నారు. అలాగే రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని టపాకాయల దుకాణాలు ఏర్పాటు కోసం ఇప్పటికే ముగ్గురు రెన్యువల్,కొత్తది ఒకరిది ఉన్నతాధికారుల అనుమతులు మంజూరు కోసం పంపడం జరిగింది అన్నారు.టపాకాయల దుకాణాలు ఏర్పాటు సంబంధించి శ్రీకాళహస్తి మార్గంలోని సాయిబాబా ఆలయానికి సమీపం,జూనియర్ కళాశాల క్రీడా మైదానము తదితర ప్రాంతాలను పరిశీలించి, పోలీస్,అగ్నిమాపక అధికారుల సమన్వయంతో దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

కాబ్బడీ పోటీలకు మదర్ థెరిసా విద్యార్థిని

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని మదర్ థెరిసా ఇంజనీ రింగ్ కళాశాల విద్యార్థిని విశ్వావిద్యాలయ జోనల్ పోటీలకు ఎంపికై నట్లు కరెస్పాండంట్ రవీంద్రబాబు తెలిపారు. గత రెండురోజుల క్రితం జరిగిన అంతరకాలశాల పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని అనంతపురం జేయన్ టీయులో జరిగే జోనల్ పోటీల్లో హర్షిత పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, సునీల్ ప్రతేకంగా అభినందనలు తెలిపారు.

ముక్కంటి సేవలో ఎథిక్స్ కమిటీ చైర్మన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శుక్రవారం శాసనమండలి సభ్యులు, ఎథిక్స్ కమిటీ చైర్మన్ మురుగుడు హనుమంతరావు కమిటీ సభ్యులతో కలసి దర్శించు కున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కుంభాభిషేక పూజల్లో బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఉడమలపాడు పంచాయతీ శెనగలనమిట్టలో నూతనంగా నిర్మించిన గణపతిస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన కుంభాభిషేక వేడుకల్లో వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు ఈమెను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఆలయ కుంభాభిషేక కార్యక్రమానికి బియ్యపు పవిత్ర రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర్, రమేష్, చిరంజీవి, వెంకట్రామన్, మణి, రామారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు
బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కత్తి రాజేశ్వరి శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు గుంటూరు జిల్లా తాడికొండ మండలం కనలేరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ విద్యార్థుల శ్రీకాళహస్తి నుంచి బయలుదేరి పీడీ మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వెళ్లారన్నారు. ఈ పోటీలు మూడు రోజులు ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు వెంకట ముని, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి అమర్‌కి సాదర స్వాగతం

విశాలాంధ్ర- తిరుపతి : జాతీయ మీడియా మరియు అంతర్ రాష్ట్ర వ్యవహారాల సలహాదారు, ఆం.ప్ర శ్రీ దేవులపల్లి అమర్ తిరుపతి జిల్లాలో రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న వీరికి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య సాదర స్వాగతం పలికారు. అనంతరం అమర్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

చంద్రగిరి విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి విద్యుత్ సబ్ స్టేషన్‌లో శుక్రవారం ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో దుర్గాదేవిని అలంకరించి విద్యుత్ పరికరాలను దుర్గాదేవి ముందు ఉంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఈ శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటంతో పాటు వారికి 24 గంటలు సేవలు చేయటానికి అందుబాటులో ఉంటారని ఏడిఈ శేషాద్రి రెడ్డి తెలిపారు. ఏదైనా చిన్నపాటి సమస్యలు తల ఎత్తితే ప్రజలు సానుకూలంగా స్పందించి తమ సిబ్బందికి తెలియచేస్తే వెంటనే మరమ్మతులు చేస్తామని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో విశేష సేవలు అందించిన సిబ్బందితోపాటు స్థానిక పాత్రికేయులకు దుశ్శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు నాగరాజ, హరి, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వాలంటరీ వ్యవస్థతోనే అభివృద్ధి సాధ్యం

మంత్రి సోదరులు శ్రీ వై. రాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గంలోని సచివాలయం పరిధిలోని వాలంటరీ వ్యవస్థతోనే సంక్షేమం మరియు అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మంత్రి ఆర్.కె. రోజా సోదరులు శ్రీ వై. రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. నగరి మున్సిపాలిటీలోని 25, 26 వార్డుల పరిధిలోని కన్వీనర్లు , గృహసారథులు, వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ వై.రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని సచివాలయం పరిధిలోని కన్వీనర్లు , గృహ సారథులు, వాలంటీర్లు సమైక్యంగా అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల అమలు కోసం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సచివాలయం పరిధిలోని కన్వీనర్లు , గృహ సారథులు, వాలంటీర్లు వారికి కేటాయించిన యాభై ఇళ్లలోని వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం సచివాలయం పరిధిలోని ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లను నియమించి నట్లు చెప్పారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు రాకుండా దోమలవ్యాప్తిని నివారించడానికి నీటిని నిల్వలేకుండా చూడాలని కోరారు. వర్షాకాలంలో డెంగ్యూ వైరల్ మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు రాకుండా ప్రజలను చైతన్యవంతులు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు జ్యోతి ఇంద్రయ్య, భాస్కర్ వైఎస్సార్సీపీ నాయకులు కన్వీనర్లు గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి అక్రమ నిలువలు
బయటకు తీయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

ఉల్లి అక్రమ నిలువుల ఉన్న గోదాము వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి : ఉల్లి అక్రమ నిల్వలు ఉన్న గోదాములపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ఆటోనగర్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఉల్లి గోదాము వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సామాన్య ప్రజలు కొనలేని విధంగా ఉల్లి రేట్లు పెరిగిపోయాయని ఉల్లి రేట్లు మార్కెట్లో 90 రూపాయలు ఉన్నదని రైతుల వద్ద నుండి 20 రూపాయలకు కొని వ్యాపారస్తులు అక్రమంగా గోదాంలో నిలువ ఉంచుకొని అధిక రేట్లకు అమ్ముకొని ప్రజలను మోసం చేస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో విజిలెన్స్ అధికారులు నిలువ ఉన్న గోదాములపై చర్యలు తీసుకోకుండా నిమ్మకనీరెత్తిరెట్ల వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ అధికారులు అక్రమ నిలువలు ఉన్న ఉల్లిని బయట తీసుకొచ్చి ప్రజలకు సబ్సిడీ రూపంలో పంపిణీ చేయాలని లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో అక్రమ నిలువులో ఉన్న గోదాములపై దాడి చేసి ప్రజలకు పంచుతామని హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొని సబ్సిడీ రూపంలో ఉల్లి ప్రజలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎం శివ ,ఎండి రవి, కేవైరాజా, రామకృష్ణ ,పద్మనాభ రెడ్డి, రత్నమ్మ, జింక నాగరాజు, నవీన్ ,ఓం రాజ్ ,హరి కృష్ణ ,మునీశ్వర్, వెంకటేష్ ,సురేష్ ,ప్రమీలమ్మ ,లాజర్, అల్లా భాష ,విజయ ,అలివేలమ్మ ,రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 42 వినతులు : జెసి

విశాలాంధ్ర- చిన్నగొట్టిగల్లు : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులకు అర్థవంతమైన పరిష్కారం చూపాలని జెసి డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం చిన్న గొట్టిగల్లు మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జెసి, ఆర్డీఓ నిషాంత్ రెడ్డి మండల పరిధిలోని 13 పంచాయితీల నుండి వచ్చిన ప్రజలనుండి వినతులు స్వీకరించారు. రెవెన్యూ 39, పోలీస్ 1, ఎండోమెంట్ 1, ఇరిగేషన్ 1 వంతున వినతులు అందాయని నిర్ణీత సమయం లో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం జెసి, ఆర్ డి ఓ తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, స్థానిక తాసిల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో నాగేంద్రబాబు ఎంఈఓ సత్యనారాయణ, ఎం పి పి యుగెంధరరెడ్డి,సర్పంచ్ లు, ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నేత మృతికి నివాళి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చోడవరం పంచాయతీ సిద్దిగుంట దళితవాడకు చెందిన రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి నివాళులు అర్పించారు. రామచంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కోరుకున్నారు. రామచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు. కాగా టీడీపీ నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, చంద్రమ్మ, మల్లేశ్వరి,.నాయకులు చంద్రారెడ్డి, వెంకటయ్య, సురేంద్ర యాదవ్, మునిరాజా యాదవ్, తాతయ్య, జనార్దన్ నారాయణమ్మ, రమేష్, పెంచలయ్య, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ సాకుతో బియ్యం ఆపరాదు : ఆర్ డి ఓ

విశాలాంధ్ర - చిన్నగొట్టిగల్లు : బియ్యం కార్డు కలిగివున్న వారికి బయోమెట్రిక్ పడలేదనే సాకుతో బియ్యం పంపిణీ ఆపరాదని వాలింటర్ బయోమెట్రిక్ తో తక్షణమే అందించాలని తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం చిన్న గొట్టిగల్లు మండల కేంద్రంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు పంచాయతీ పరిధిలోని రెడ్డమ్మ తనకు అందాల్సిన రేషన్ బియ్యం బయోమెట్రిక్ పడలేదని ఇవ్వడం లేదని ఆర్డీవోకు వినతి సమర్పించగా, తక్షణమే సంబంధిత సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ యుగంధర్ కు సూచిస్తూ బయోమెట్రిక్ పడని వారికి వాలంటర్ బయోమెట్రిక్ తో అందించే వెసులుబాటు ఉందని ఎట్టి పరిస్థితుల్లో ఆలస్యం చేయడానికి వీలులేదని సూచించారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ సంబంధిత వాలింటర్ సహాయంతో ఆమెకి రేషన్ బియ్యం అందించారు.

బోల్తా పడిన బొలెరో వాహనం

--- డ్రైవర్‌కు గాయాలు ---

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పరిధిలోని ఇన్నమాల గుంట వద్ద టమోటాలను తరలిస్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటన శుక్రువారం ఉదయం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై నాగార్జున్ రెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని బోల్తా పడిన బొలెరో వాహనాన్ని జెసిబి సాయంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పక్కకు తీశారు.చిన్నపాటి గాయాలతో డ్రైవర్ తప్పించుకోగా టమోటాలు నేలపాలు అయ్యాయి.అయితే ఈ ప్రాంతంలో తరుచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్న తరుణంలో ఇక్కడ వాహనదారులు జాగ్రత్తగా బండి నడపాలని పోలిసులు కోరుతున్నారు.

కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి

--- కిలో ధర సెంచరీ దిశగా పరుగులు ---

విశాలాంధ్ర-తొట్టంబేడు :సామాన్యులకు నిన్నటి వరకు టమాటా కన్నీళ్లు పెట్టించగా ...తాజాగా ఉల్లి కన్నీళ్లు పెట్టిస్తోంది. ఉల్లి కిలో ధర రూ. సెంచరీ దిశగా పరుగులు తీస్తోంది. ఉల్లి ధర ఆకాశానికి పెరిగి పోవడంతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. సాధారణంగా మనం తినే ప్రతి కూరలో ఉల్లిగడ్డ వాడుతాం. అలాంటి ఉల్లి ధర మరోసారి కొండెక్కింది. రిటైల్ మార్కెట్‌లో శుక్రవారం నాణ్యత కలిగిన తెల్ల ఉల్లి గడ్డ ధర కిలో.రూ.85- రూ.90 వరకు పలికింది. ఇక ఎర్ర ఉల్లి గడ్డ ధర కిలో రూ.70- రూ.80 మధ్య పలికింది. మహారాష్ట్ర, కర్ణాటకలో ఉల్లిని అధికంగా పండిస్తారు. ఇక్కడి నుంచే దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఉల్లి ఎగుమతి చేస్తూ ఉంటారు. ఈ ఏడాది వర్షాలతో పంట నష్టం ఏర్పడటం... కొత్త పంట దిగుబడులు మార్కెట్‌కు రాకపోగా... పాత నిల్వలు తగ్గడంతో ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెప్టెంబరు మొదటి వారంలో ఉల్లి కిలో రూ.30 ఉండగా రెండు నెలల్లో అమాంతం పెరిగింది. మార్కెట్‌లో ఉల్లి ధర రోజు రోజుకు పెరిగి పోతుండటంతో కొనలేక, తినలేక దాని వాడకాన్ని తగ్గించుకునే పరిస్థితి ఏర్పడింది. కొన్ని హెూటళ్లు, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్ లో 'నో ఆనియన్' బోర్డులు పెడుతున్నారు. ఉల్లి ధర తగ్గేవరకు కొనకపోవటం, తినక పోవటమే మంచిదనే అభిప్రాయానికి సామాన్యులు వస్తున్నారు. నవంబరు నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంటుందని... ఆ తరువాత ఉల్లి ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు

మాదిగల విశ్వరూప మహాసభపై ఎంఆర్‌పిఎస్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మాదిగల విశ్వరూప మహాసభ ఛలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఈ నెల 8న హైదరాబాద్ కేంద్రంగా జరుగు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఏర్పేడు మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఏర్పేడు మండలంలోని చెన్నంపల్లి అరుంధతివాడ, మునగల పాలెం అరుంధతివాడ, రావిళ్ల వారి కండ్రిగ అరుంధతివాడ, కొత్త వీరాపురం అరుంధతి వాడ వాడలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి వెంబటి రాధా కృష్ణ మాదిగ, శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజా మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు యతీష్ మాదిగ, శ్రీకాళహస్తి పట్టణ యువసేన అధ్యక్షులు వెంకట ముని మాదిగ, మునగలపాలెంఇన్‌ఛార్జివినీత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర -తిరుమల : పార్వేట మండపం, అలిపిరి పాదాల మండపం వద్ద గల విశ్రాంతి మండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఖండించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో మీడియాతో మాట్లాడారు.పార్వేట మండపం స్థానంలో కళాఖండాలను యథాతథంగా ఏర్పాటు చేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని, ఇది అత్యంత సుందరంగా ఉందని ఈవో చెప్పారు. అయితే సదరు బిజెపి నేత పాత మండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. ఈ విషయానికి సంబంధించి శ్రీ భానుప్రకాష్ రెడ్డి నేరుగా వస్తే పాత మండపం ఫొటోలను, నూతన మండపాన్ని పరిశీలించి ఏది బాగుందో మీడియా సమక్షంలో స్పష్టం చేస్తామని తెలియజేశారు. అలిపిరి పాదాల మండపం వద్ద భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు ఉన్న విశ్రాంతి మండపం మరమ్మతులకు ఆస్కారం లేని విధంగా శిథిలావస్థకు చేరుకుందని ఈవో చెప్పారు. ఇంజినీరింగ్ అధికారులు మండపాన్ని పరిశీలించి పునరుద్ధరించాలని ఇచ్చిన నివేదిక మేరకు జీర్ణోద్దరణ చేస్తున్నామన్నారు. ఈ రెండు మండపాలు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో లేవని, వీటి పునరుద్ధరణకు పురావస్తు శాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు.సున్నితమైన ఇలాంటి విషయాలను వక్రీకరించి స్వార్థం కోసం అసత్య ప్రచారం చేస్తే వ్యవస్థ పైన భక్తులకు అపనమ్మకం ఏర్పడుతుందని, ఇది హిందూ సమాజానికి అన్యాయం చేసినట్టు అవుతుందని తెలియజేశారు.

----- నకిలీ మద్యం మందు అమ్మి -----

వేలకోట్లు ధనార్జన చేసిన చరిత్ర జగన్ రెడ్డిది కాదా

- ప్రజల్లో తిరగనీయకుండా చేయడమే లక్ష్యంగానే మద్యం కేసు
- జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని శుక్రవారం సాయంత్రం విలేకర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ కనిపించిన మహిళలుకు నాకు అధికారం ఇవ్వండి అంచలవారీగా మద్యపానం నిషేధం చేస్తానని ఆయన ఇచ్చి మహిళలు ఓట్లు దండుకొని నేడు నకిలీ బ్రాండ్లు, కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది వేలకోట్ల దండుకొన్న జగన్ రెడ్డి.. తెలుగుదేశం హయాంలో మద్యం కుంభకోణం అంటూ చంద్రబాబుపై కేసు పెట్టడాన్ని చూస్తే దీనికి మించిన కామెడీ ఇంకేమైనా ఉంటుందా అని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు చంద్రబాబుపై మద్యం పేరుతో తప్పుడు కేసు పెట్టడాన్ని నిరసిస్తూ చిత్తూరు జిల్లా పార్టీ కార్యాలయం నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. ప్రపంచంలో ఎక్కడా దొరకని బ్రాండ్లను తీసుకొచ్చి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారు దాదాపు 30 వేల మంది ప్రాణాలు తీసి మహిళల మాంగళ్యాలు తెంచారు. మద్యం షాపులన్నింటినీ చెప్పుచేతల్లో పెట్టుకుని నాలుగేళ్లలో రూ.లక్ష కోట్లు జేబులో వేసుకున్నారు. మద్య నిషేధం హామీని గాలికొదిలి గ్రామాల్లో బెల్టు షాపుల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు. చిన్న పాన్ షాపులో కూడా డిజిటల్ పేమెంట్స్ ఉన్నా. మద్యం షాపుల్లో క్యాష్ అండ్ క్యారీ' విధానంతో దోచుకుంటున్నారు. ఇలాంటి జగన్ రెడ్డి గతంలో కుంభకోణం జరిగిపోయింది అంటూ కేసు పెట్టడం దుర్మార్గం చంద్రబాబును ప్రజల్లో ఉండనీయకుండాచేయడమే లక్ష్యంగా తప్పుడు కేసు పెట్టారు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నాడన్న కక్షతో మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేశారు రాష్ట్రంలో బీసీలను అణచివేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారు బీసీ వర్గాలపై దాడులు దౌర్జన్యాలతో అణచివేయాలని ప్రయత్నిస్తున్నాడు రాష్ట్రంలోనిబీసీలంతాఏకమయ్యారని, బీసీల జోలికొస్తే వారి సత్తా ఏంటో వచ్చే ఎన్నికల్లో చూపిస్తాం. జగన్ రెడ్డి నియంతృత్వ పాలననుఅణచివేస్తామని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమం లో చిత్తూర్ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్మగ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదలియార్ సాధికార కమిటీ అధ్యక్షులు త్యాగరాజన్,చిత్తూరు పార్లమెంట్ యాదవ్ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, చిత్తూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్,కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, పలమనేరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు నాగభూషణం జీడి నెల్లూరు బిసి సెల్ అధ్యక్షులు రవి యాదవ్ చిత్తూరు పట్టణ మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి, కురుబ సాధికార కమిటీ అధ్యక్షులు బత్తి నాయుడు, చిత్తూరు పార్లమెంటు బీసీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మురగ జీడి నెల్లూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు జ్యోతి యాదవ్ ,పుత్తూరు మున్సిపల్ 26 వ వార్డు ఇంచార్జ్ లక్ష్మీపతి,మాజీ కౌన్సిలర్ ధరణిపతి తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఎస్వీయూలో ఇష్టానుసారంగా డిపార్ట్మెంట్ లావిలీనం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జనాభా విద్య విభాగం కోర్సుకు సోషల్ వర్క్ కోర్సు కు కలిపి సరిపడా విద్యార్థులు ఉన్న ఉమెన్ స్టడీస్ విభాగమును పాపులేషన్ లో కలపాల్సిన అవసరం ఏముంది పాపులేషన్ విభాగంలో విలీనం అయినా ఉమెన్ స్టడీస్ కు పాపులేషన్‌లో ఉన్న పోస్టులను తీసి ఉమెన్ స్టడీస్ కు కేటాయించా రూ ఉమెన్స్ స్టడీస్‌కు మాత్రమే అన్ని డిపార్ట్మెంట్ల వలె కాకుండా విలీనం చేసిన డిపార్ట్మెంటు కు నాలుగు పోస్టులు ఎందుకు కేటాయించారు మరియు ఆంధ్రప్రదేశ్లో జనాభా విద్య విభాగం 18 యూనివర్సిటీలలో ఎక్కడ లేదు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తప్ప అయితే ఈ విభాగం కు ఒక్క పోస్టు కేటాయించకపోవడం గమనార్హం ఈ విషయమై విశ్వవిద్యాలయంలోని ఉన్నతాధి కారులకు తెలియజేసిన ఈ సమస్యపై ఎందుకు స్పందించడం లేదు అయితే ఎవరి కోసం ఉమెన్ స్టడీస్ ను పాపులేషన్ లో కలపాల్సి వచ్చిందో ఆ నాలుగు పోస్టులను ఎవరికోసం కేటాయించారు పాపులేషన్ విభాగం సిలబస్ వేరు అదే విధంగా ఉమెన్ స్టడీస్ విభాగం సిలబస్ వేరు 1973లో ఏర్పడిన పాపులేషన్ విభాగం 23 సంవత్సరం లో స్వర్ణోత్సవాలు కూడా జరుపుకుంది 2009లో ఉమెన్స్ స్టడీస్ విభాగం ప్రారంభించారు పోస్టులను మాత్రం ఉమెన్స్ స్టడీస్ కు కేటాయించడం పాపులేషన్ కు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం వారు పాపులేషన్ సిలబస్ను ఎలా చెప్పగలరు ఈ విధానం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడటం ఎంతవరకు సమంజసం ఉమెన్ స్టడీస్ ను పాపులేషన్ విభాగంలో మెర్జ్ చేయడానికి యూజీసీ అప్రూవల్ తీసుకున్నారా ఈ డిపార్ట్మెంట్లో చదివిన పూర్వ విద్యార్థులు ఎన్నో ఉన్నత పదవులను పొంది ఉన్నారు ఉదాహరణకు ఇక్కడ ప్రొఫెసర్ గా ఉన్న టి లక్ష్మమ్మ హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ అయ్యారు.

మండల సమావేశంలో సమస్యలపై గళం విప్పిన సభ్యులు

విశాలాంధ్ర - చంద్రగిరి: శుక్రవారం జరిగిన చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు సమస్యలపై గళం విప్పారు. చంద్రగిరి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ్యులు కొత్త యంపిడిఓ బాలాజీనాయక్ కు స్వాగతం పలికి బదలీ అయిన ఎంపీడీవో రమేష్ బాబుకు వీడ్కోలు పలికారు. మండలంలోని అన్ని శాఖలలో పేరుకుపోయిన సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. విద్యాశాఖలో నాడు నేడు పనులు, అంగన్‌వాడీలకు సొంతభవనాలు,విద్యుత్, టౌన్ బస్సులు, బస్టాండ్,పాఠశాలల్లో మరుగుదొడ్లు, గ్రామీణ రోడ్లు,తదితర సమస్యలు పై స్పందిస్తూ అధికారులు ను నిలదీశారు. శ్రీవారి దర్శనానికి కాలినడకన వచ్చే ఇతర రాష్ట్రాల యాత్రికుల కోసం పనపాకం నుండి చంద్రగిరి మధ్యలో బైపాస్ రహదారి పక్కన ఐదు సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అక్కడ ఓ భవనాన్ని నిర్మిస్తే యాత్రికులు సేద తీరుతారని యాత్రికులకు భోజనవసతి సౌకర్యం కల్పించడానికి దాతలు ముందుకు వస్తున్నారని అయిదు సెంట్లు ప్రభుత్వ స్థలం కేటాయించాలని నర్సింగాపురం సింగల్ విండ అధ్యక్షులు మల్లం చంద్రమోహన్ రెడ్డి యంఆర్ఓ శిరీష ను డిమాండ్ చేశారు. చంద్రగిరి మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 150 కోట్ల రూపాయాలతో గ్రామాలను అభివృద్ధి చేసినట్లు ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి పేర్కొన్నారు. నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని తుడా నిధులతో పండగలోపు ఫౌండేషన్ వేస్తామన్నారు. పంచాయితీలలో తుధా నిధులతో పనులు చేసేందుకు పనులు గుర్తించామని వాటికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీపీ హేమెంద్రకుమార్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయితీ గ్రామాలలో గతంలో గుర్తించిన పనులు కొన్నింటిని తుధా రద్దు చేసిందని వాటిని సర్పంచులు, ఎంపీటీసీలు చూసుకోని రద్దు అయిన పనులలో ముఖ్యమైనవి గుర్తిస్తే మరోసారి ఆపనులకు నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండల సమస్యలపై వాడీ వేడిగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. 'బాబుతో నేను'... 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాము పడుతున్న బాధలు గురించి ప్రజలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... తమ మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి మొత్తం తమ మామ హయాంలోనిదే అని ఆమె చెప్పారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలకు ఏనాడూ విఘాతం కలగలేదన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కనీస హక్కుల కోసం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తున్నారని రిషితారెడ్డి వాపోయారు. ఇందులో భాగంగానే తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో పాటు పలువురు టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని ఆమె చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై కూడా జగన్ సర్కారు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అండగా నిలవాలని రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, టీడీపీ నేతలు షాకీర్ అలీ, ప్రకాశ్ నాయుడు, అస్మత్, రేణుకమ్మ, మునిరాజా యాదవ్, రామచంద్రయ్య, ఎంఎస్ రెడ్డి, గుర్రప్పశెట్టి, జగదీశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనిత, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులుగా సిద్ధులు గారి ప్రసాద్ నియామకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులుగా సిద్ధులు గారి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులుగా సిద్ధులు గారి ప్రసాదుని రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు మచిలీపట్నం లోని ఆయన స్వగృహమునందు ఈ నియామక పత్రం అందించారు. రాధా రంగా మిత్రమండలి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్(తిరుపతి) సహకారంతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు (మచిలీపట్నం)మాట్లాడుతూ సిద్ధులు గారి ప్రసాద్ ని శ్రీకాళహస్తి నియోజకవర్గం రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఆయనకు ముందుగా "శుభాకాంక్షలు"తెలుపుతూ ప్రసాద్ రిటైర్డ్ హౌసింగ్ డిపార్ట్మెంట్లో పనిచేసినప్పటి నుండి శ్రీకాళహస్తిలో ఆయన అంటే చుట్టుప్రక్కల తెలియని వారు ఎవరూ లేరు. అందరకు చిరపరిచితుడు. అందరిని కలుపుకునే మనస్తత్వం కలిగిన ప్రసాద్ ఈ పదవికి వన్నెతెచ్చే లా "కీ"శే"వంగవీటి మోహన రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అన్ని రాజకీయ పార్టీలకతీతంగా, కులమతాలకు అతీతంగా, అందరినీ కలుపుకుని రాధా రంగా మిత్రమండలిని బలోపేతం చేస్తారని, ఆయన మీద నమ్మకంతో ఈ నియమ పత్రం ఇవ్వడం జరిగినట్లు తెలిపారు. అధ్యక్షులు సిద్ధులు గారి ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని అప్పగించినందుకు ముందుగా అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావుకి(మచిలీపట్నం) ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలపాలిటి,పెన్నిధి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అన్ని కులాల వారికి తగిన న్యాయం చేస్తూ, నా చేతనైన సహాయ సహకారాలు అందరికీ అందిస్తూ, వర్గ విభేదాలు లేకుండా నా మిత్రుల సూచనల మేరకు అందర్నీ కలుపుకుని నేను రాధా రంగా మిత్రమండలిని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలపాటి మోహనరావు, కొట్టేడి మధుశేఖర్, శ్రీపురం సుధాకర్, నున్న అరవింద్ నాయుడు, వడ్రే మురళీకృష్ణ, విలేఖరి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.